...ష్ఠితో ఒంగియున్నారై చేత బడు కృషి సీమ హాదా
...వర్గమైనది యనుటకు సందేహము లేదు.

...జవ బాహుబల్యము కష్టించి, చెమటయూ
...ఫలింపచేసినది, జమీందారనియూ,
...ఇనాందారనియూ, ఒకవ్యక్తి సాలువగాక
...రి పరాత్తుగా సిబ్బందితో వచ్చి, కృషీ
...వలోని దరిద్రనారాయణునికి గంజి
...మైన యుంచక, వాని కష్టసుఖముల
...చారించక, వానికృషి పెట్టి తోడ్పాటుగాని
...త్సాహముగాని నొసంగక, వాని కష్ట
...తమును గ్రద్దవలె తన్నుకొనిపోయి,
...లలో పిచ్చివిడిగా భోగములకై ఖ
...ములకై, ప్రతిష్టకై, ఖర్చుపరచు రో
...పోయిననని మనము తెలుసుకొనవ
... ఇందువలన ఆ బీద కృషికునిలోని
...సోహం" ఆముష్మికముగా తృణీకరింప
...నన్నాడు. ఐహికముగా ఆ కృషీవ
...తిండి లేకపోవుటవలనను మానసిక
...ము లేకపోవుటవలనను, శారీరక,
...ఇక వటుత్వములులేక జాతికి
...సిన పదార్థములను తృప్తి చేయజా
...న్నాడు. ప్రకృతి దత్తమైన ద్రవ్య
..., శక్తులను, అవకాశములను పూర్ణ
...గమునకు తెచ్చుటకు సమర్థుడ
...న్నాడు. అందువలన జాతికి,
...జాతికి, విశ్వకళ్యాణములకు అవరో
...కల్గుచున్నది. కాన నేడు భూసమి
...మూలముగా రయత్వారీ ఉద్యమ
...జమీందారీ రయితుల సంఘోద్య
... కార్మికోద్యమము. మన్నగు ఉ
...ప్రచారకుల దరుసు యథాశక్తిగా
...అర్థికాభ్యుదయసిద్ధి" అను మహదా
...యొక్క వెలుగుమగూర్చియే మం
...నొవ్వుచున్నారు. ఈవిశాలతత్వమును
...కము విధిగా తెలసికొని స్వల్ప పరిమితి
...తనుపుల నేయ ద్యమమందు వినియో
...ను ధన్యులమే.

...నేడు జమీందారీ రయితు అన్నివిధ
...దైన్యతలోనున్న మాటకు రెండవ
...ప్రాయములేదు. జమీందారీ రయితు
... దైన్యతఅవగా దేశములోని 23
...వ్యవసాయకులలో ... జనుల దై

న్యతయని మనము మరువరాదు. దీనిని
బాపుట జనతా జాతియొక్క దైన్యతను
బాపుటయే కాన నేడి భారము దేశమును
మానవసంఘమునను, విశ్వమును ప్రేమించు
ప్రతివ్యక్తియుందును—రయితు, భూస్వామి,
జమీందారు, సర్కారు, అను భేదములేక
కలదు. ఇట్టి ఉన్నతసందేశముతో తమ
పత్రిక వెలువడినదని నమ్ముచున్నాను. తమ
పత్రికయొక్క ఉత్తమసందేశము ప్రధాన
వ్యాసమందు సువ్యక్తము చేయబడినది.

దేశపు బహుళ సంఖ్యాకులైన వ్యవ
సాయకుల క్రమేణ దుర్భరమగుచున్న ప్ర
స్తుత కష్టజీవనము చక్కబడవలెనన్న
మూడు సంస్కరణములు వెంటనే జరుగవ
లెను. (1) ప్రతివ్యవసాయక కుటుంబము
నకును, 5 ఎకరములు తక్కువగాని కమత
ముండవలెను. (2) పెట్టుబడి, నవీన వ్యవ
సాయ పద్ధతుల జ్ఞానము సుకరముగవారికి
లభించవలెను. (3) భూమిపైనందు పన్ను
లు వ్యవసాయకుని ఆర్థికసమర్థత (Ability
to pay) ను బట్టి యేర్పడవలెను. ఈ సూ
త్రములకులోబడి రయిత్వారీ గ్రామములలోని
సెటిల్ మెంటు విధానము, జమీందారులకు
వర్తించు, పర్మనెంటు సెటల్ మెంటువిధానము
యెస్టేటులాండుచట్టము, సహకారసంఘచట్ట
ము బోర్డుస్టాండిగు ఆర్డర్లు, భూములక్రమ
ణచట్టము, మున్నగునవి సంస్కరించుట నూ
తన చట్టముల నిర్మించుట జరుగవలెను.
ప్రభుత్వము, జమీందార్లు తమ బాధ్యతను
గుర్తెరుంగవలెను.

ప్రస్తుతము యెస్టేటు ల్యాండు చట్ట సవ
రణకై ఆంధ్ర జమీందారీ రయితులసంఘ
మును, తమ జిల్లాసంఘమువంటి సంస్థల
ద్వార తీవ్రాందోళనము పూనుకొనమన్నది.
ఇట్టి తరుణములో, నవ్యభావముల కుదయ
కాలమైన నేడు; కష్ట పరంపరలలో చిక్కు
కొని వాని నివారణోపాయము మూటయ
టుండు వానిని ప్రకటించుటకుకూడ శక్తి
లేని నిస్సహాయమైన స్వార్థ నరకులమైనట్టి సం
ఘధర్మము పలుచనైనట్టి వ్యవసాయకుల
యైన నీ జమీందారీ రయితుసంఘ నేము
... బయల్వెడలిన

మీ పత్రికకు సాఫల్యవాదములు. మీపత
త్రికాపుత్రిక దిగ్విజయములో వర్ధిల్లుగాక
యని సంఘ స్వరూపుడైన భగవానుని
ప్రార్థించుచున్నాను.

కోవూరు తాలూకా బోర్డు.

(నెల్లూరుజిల్లాబోర్డుప్రసిడెంటుగారికి కావలి తాలూకా బోర్డు యెన్నిక సభ్యుడు గొట్టిగుండాల బాలకృష్ణారెడ్డిగారు వ్రాసిన లేఖ.)

అయ్యా,

తాము నూతనముగా యేర్పడుచున్న కోవూరు తాలూకాబోర్డునకు నన్నొక సభ్యునిగా నియమించి నందుకు నందుకు తమకెంతయు కృతజ్ఞుడను. పూర్వపు కావలితాలూకాబోర్డు నందు కోవూరు తాలూకాకుండి యెనమండుగురు యెన్నిక సభ్యులున్నూ ముగ్గురునియమిత సభ్యులున్నూ, యుండిరి. వీరిలోనుండి మిగిలిన అయిదు స్థానములకును యీనూతనబోర్డునందు భర్తీచేయుట క్రమమైయుండెను. అట్లుగాక పూర్వపుకావలితాలూకా బోర్డునందు సభ్యులుగానున్న యిరువురు నియమిత సభ్యులను తొలగించి వారిస్థానములను వేరువారలని యామకము చేత భర్తీచేయించుటయేగాక ప్రతికూలురను తొలగించుట అనుకూలురను చేర్చుకొనుటయను విస్తృత న్యాయములను మాత్రమే పోషించునట్లు తెలియుచున్నది. యింకు జననమాదరణీయములను నీవి నియమము లెవ్వియు గానుపించుటలేదు. తోడి సభ్యుల సాహచర్యమును నాకు కారణముగా దప్పించినకారణ మునకు తమనియామకము నంగీకరించజాలనని క్షమింప గోరెదను.

జి. బాలకృష్ణారెడ్డి.

—o—

"జమీందారీరైతు"

—:o:—

ఇది పదునాలుగు జిల్లాల యందలి రైతులకు ఉపయోగపడు వారపత్రిక గాన యీ ప్రకటనలు యీపత్రికయందుచేసిన గొప్పలాభముల బొందగలరు. (ఇందు రైతుల హక్కు బాధ్యతలు వ్యవసాయము, విద్య, ఆర్థికపరిస్థితులు వాని అభివృద్ధికి వలయు మార్గములు మున్నగు విషయములను గూర్చి చర్చించబడును. సంవత్సర చందా రు. 4 లు.)

—: ప్రకటన రేట్లు :—

పూర్తి పేజీ 1 సంవత్సరముకు రు 360.
,, 6 మాసములకు రు 200.
,, 3 మాసములకు రు 110.
,, ఒకదఫా ప్రకటించుటకు రు 10.
ఒకకాలము 1 సంవత్సరముకు రు .30.
,, 6 మాసములకు రు 70. } సగముకాలముకు సగము రేటు.
,, 3 మాసములకు రు 40.
,, ఒకదఫా ప్రకటించుటకు రు 3—8—0.

ఒక కాలములో 5 అంగుళములకు యెక్కువగా నుండి నెలరోజులు ప్రకటించు నెడల దఫా 1-కి ... ... అం. 1-కి రు 0—4—6.
ఒకదఫా ప్రకటించుటకు మాత్రం ... ... అం. 1-కి రు 0—6—0.
5 అం॥లకు తక్కువ యున్నయెడల ... అం. 1-కి రు 0—5—0.
ఒకదఫా ప్రకటించుటకుమాత్రము... ... అం. 1-కి రు 0—7—0.

కోర్టుల ఋలాకా ప్రకటనలు:— 1 కాలములో 5 అం॥లకు 1 దఫాకు రు 4—0—0. ఇంతకు హెచ్చునెడల పైదామాషా ప్రకారము యేర్పడే మొత్తం.

ఆఖరు పేజీ— పూర్తిపేజీకి:— 1 సంవత్సరముకు రు 400.
6 మాసములకు రు 220.
3 మాసములకు రు 120.
దఫా 1 కి రు 12.

పరా:— దీర్ఘకాలపు ప్రకటనలకు ప్రత్యేక సౌకర్యములు గలుగజేయబడును.

వివరములకు ఈక్రింది చిరునామాకు వ్రాయవలెను.

మేనేజరు,
"జమీందారిరైతు"
నెల్లూరు.

సంపాదకుడు ప్రకాశకుడు, నెల్లూరు వెంకట్రామానాయుడు. పింగళి ముద్రాక్షరశాలలో ముద్రి[illegible]

నెల్లూరు రయితు సంఘము.

—::—

ఈ జిల్లాలో ప్రతి తాలూకాలోను డివిజనులోను తాలూకా కమిటీల యేర్పాటు కావలసినట్లు తీర్మానించబడిన ప్రకారము ఆ వృటిదకు (15—3—50) గూడూరు రాపూరు, కోవూరు తాలూకాలలోను ముత్తుకూరు డివిజనులోను తాలూకా కమిటీలు యేర్పాట్లు కాబడియున్నవి. ప్రతికమిటీయును కార్యనిర్వాహక వర్గము వారు యెన్నుకోబడియున్నారు. రివిన్యూ ఫిర్కా వకటింటికి ముగ్గురేసిసభ్యులు ప్రకారము కార్యనిర్వాహకసభ్యులు యెన్నుకొనబడినారు. కోవూరు తాలూకా చాలా గొప్పతాలూకా అయినందున కార్యాలయము యిందుకోట్లనుంచి అయిదుగురిని యెన్నుకొనియున్నారు. కోట గ్రామ కాపురస్తులయిన శ్రీయుత పెళ్లేటి వీరరాఘవరెడ్డిగారు గూడూరు తాలూకా కమిటీ ప్రెసిడెంటుగాను పొదలకూరుగ్రామ కాపురస్తులయిన బెజవాడ రామిరెడ్డిగారు రాపూరు తాలూకా ప్రెసిడెంటుగాను. ముత్తుకూరు [illegible] శ్రీయుత, ఈదూరు రామచంద్రారెడ్డిగారు, ముత్తుకూరు డివిజనుకమిటీ ప్రెసిడెంటుగాను, శ్రీయుత కె. వెంకటరమణారెడ్డిగారు (బి.ఎ.బి.ఎల్.) గారు కోవూరుతాలూకా కమిటీ ప్రెసిడెంటుగానున్నా, యెన్నుకొనబడినారు. ఇంకను ఆత్మకూరు, కందుకూరు, కనిగిరి, ఉదయగిరి తాలూకాలలోనున్నా పొదిలి. దర్శి డివిజనులలోనున్న తాలూకా సంఘములు యేర్పాట్లు కావలసియున్నది. వాట్లను యేర్పాట్లుచేయుటకు సబ్ కమిటీ వారిని జిల్లాకమిటీవారు యేర్పాటు చేయనున్నారు. ఈ మార్చి నెలాఖరులోపల యీసంఘములు యేర్పాటుకాగలవు.

ప్రతితాలూకా డివిజను కమిటీవారును వారివారి గ్రామములయందైతేనేమి, వారి తాలూకాలలోనైతేనేమి రయితులు యనుభవించు కష్టములను కనుగొని వాటిని జిల్లాకమిటీవారికి తెలుపవలయును. తాలూకా కమిటీలు పలుమారు తమతాలూకాలోని గ్రామములయందు పర్యటనము చేసి సభలుపెట్టి రయితులందరికిని యిట్టి సంఘములవలన గలుగు మేలును తెలియజేయవలయును. నెలకు వకదఫాయైనను గ్రామములందుండువారందరును సభచేరి వారిగ్రామములందున్న యిబ్బందులను తాలూకా కమిటీవారికి తెలుపవలయును. ప్రభుత్వమువారివలనను, వారి యుద్యోగులవల్లను తదితరులవల్లను కలుగజేయబడు యిబ్బందులను చక్కగా తెలుసుకొని వాట్లను జిల్లాకాంగ్రెసువారికి తెలుపుట మంచిది. అతిశయోక్తులు లేక యెంతమట్టుకు వాస్తవమో, అంతమాత్రము తెలుపుట యవశ్యము. పరీక్షించినను నిరూపించుటకు వీలయిన వాస్తవములను తెలుపవలయునే గాని పుకారులు దని ఆధారంలేని యుంటి మాటలను గమనింపకూడదు. అన్ని తాలూకా కమిటీవారును వారితాలూకాలో రయితులసహాయములకై పలు ప్రయత్నములుచేసి వారికి అన్నివిధాలను సహాయముచేయుటకు పూనుకొనవలయును. కేవలము ఉపన్యాసములతోనే తృప్తిపడక కార్యభాగమునందు దృష్టియుంచి పరోపకార రూపముతో పనులు నెరవేర్చవలయును. అట్లుచేసిననేగాని ఈసంఘములకు గౌరవముకలిగి వారి ప్రాముఖ్యమునకు నిలువ యుండదు. ఈవిషయము అందరుగమనించెదరుగాక.

కె. వి. రాఘవచార్యులు,
సంయుక్త కార్యదర్శి.

—:o:—

తిక్కన జయంతి మహోత్సవము.

—o—

నెల్లూరు ప్రోగ్రెసివ్ యూనియన్ వారి యూజమాన్యమున శుక్లసంవత్సర శ్రీతిక్కనజయంతి మహోత్సవము గతశనివారము 22 వ తేదిన వెంకటగిరి రాజాగారి కళాశాల భవనములో జయప్రదముగా జరుపబడెను. పలువురు పౌరప్రముఖులు సభకు విచ్చేసిరి. శ్రీశ్రీ రాజా పానగల్లు పార్థసారథి రాయణింగారు బహద్దరు వారు అగ్రపీఠమలంకరించి తిక్కన స్వభావము, జీవితము, గుణశీలములు, భావనాశక్తి, రసాభ్యుచిత శైలి మున్నగు విషయములను గూర్చి తేనెలొలుకు పలుకులను ముచ్చటించి శ్రోతలవీనులకు విందొనర్చిరి. అంతట అనంతపురము కాలేజి ప్రొఫెసరు డాక్టరు చిలుకూరి నారాయణరావు ఎం. ఎ. పి. హెచ్. డి. గారు "తిక్కన కవితాశిల్పము" గూర్చి సుమారొకటిన్నర గంటసేపు గంభీరోపన్యాసమొసంగిరి. తిక్కనకావ్య కళాసృష్టిని, స్వతంత్రశక్తిని జాతీయతను, గద్యపద్యరచనా వైదగ్ధ్యమును ప్రత్యేకముగ నుగ్గడించుటయేగాక, వారు గాఢపరిశ్రమచే సేకరించిన యపూర్వవిషయములను, ఛందోవ్యాకరణ భాషాదులను సంబంధించిన వానిని పెక్కింటిని దెలిపి సహృదయుల మెప్పువడసిరి. అంతట వ్యాసరచన పోటీ పరీక్షలయందు ప్రథమస్థానమునుగొన్న శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మగారిని కేసరి స్వర్ణపతకమును, శ్రీయుత నాళము హేమచంద్రరావుగారికి కీ॥ శే॥ రేబాల సుందరరామరెడ్డిగారి స్మరణ చిహ్నముగా వారివెంటనే వారి పుత్రరత్నము మ॥రా॥రా॥శ్రీ రేబాల పట్టాభిరామిరెడ్డిగారొసంగిన స్వర్ణపదకము బహు[illegible]గా దెలపబడెను.

శ్రీయుత నాళము హేమచంద్ర రావుగారు రాజమహేంద్రిపురవాసులు, తిక్కన జయంత్యుత్సవమున బాల్గొన వలయునను కుతూహలముతో నిచ్చటికివచ్చియుండిరి. కార్యదర్శి శ్రీయుత జి. వి. సుబ్బరామయ్య యం. ఎ. గారి వందన సమర్పణముతో కార్యక్రమము సమాప్తినొందెను. అగ్రాసనాధిపతులు శ్రీశ్రీ పానుగల్లు రాజాగారు సభాకార్యము ముగిసిన వెనుకయేర్పడిన రూప్యములను యూనియనుకు గుప్తముగా విరాళమొసంగి నిజౌదార్యముచే గృహీతల నానందమగ్నులం గావించిరి. సింహపురివాసుల గర్వమునకు తావకమైన తిక్కనకవి బ్రహ్మనామము చిరస్మరణీయమగుటంకేసి, యీ జయంతి యున్ముందును ఇతోధిక వైభవముతో జరుపబడుచుండునుగాక.

విలేఖరి.

—o—

ఎప్పుడు శాసనోల్లంఘనము ప్రారంభించుట.

—o—

అహమదాబాదు కాంగ్రెసు వర్కింగు కమిటీ వారును, అఖిలభారత కాంగ్రెసు కమిటీవారును సమావేశ మయినారు. "గాంధిగారు శాసనోల్లంఘనము ప్రారంభించువరకును, దేశమంతట ప్రారంభించ మని ఆజ్ఞాపించువరకును, ఎవ్వరును శాసనోల్లంఘనము ప్రారంభింప రాదనియు, శాసనోల్లంఘనము ప్రారంభించు లోపల గాంధిమహాత్ముని అరెస్టుచేసినచో, ఆయా రాష్ట్రముల వారికి అధికార మండుననియు తీర్మానించినారట".

◆ ◆ ◆

ఆంధ్రదేశంలో సత్యాగ్రహము.

—:o:—

గాంధి మహాత్ముని అరెస్టుచేసిన యడలగాని, లేక యాలోపల ఆజ్ఞఅయిన గాని ఆంధ్రదేశంలో ఒకేదఫా సత్యాగ్రహ ప్రారంభింపబడునని కొండా వెంక ...య్య పంతులుగారు బొంబాయిలో ...నారు.

* * *

...పల్లి బాలుని సాహసము.

—:o:—

పద్మానది యందుబడి కొట్టుకొని పోవుచుండిన ఒక పెద్దమనిషిని 12 యేండ్ల ప్రాయము గల బాలుడు రక్షించ గలిగెను. ఆ బాలునికి మానవసంరక్షక సంఘమువారు బహుమతి నొసంగిరి.

—:o:—

సత్యాగ్రహమే శరణ్యము:

—:o:—

ప్రజల యాశయముల నించుకేనియు ప్రభుత్వము లెక్కసేసియుండని కారణమున ప్రజలు విసిగియున్నారనియు యింక సత్యాగ్రహమే శరణ్యమనియు అందుకు ప్రజలందరును సంసిద్ధులు కావలెననియు బెస్పెయిల్ తాలూకా భూమి సమితివారు ప్రచురించియున్నారు.

—o—

సంస్థానములు.

ఇవి మనదేశములో 563 ఉన్నవి. విస్తీర్ణము హిందూదేశములో మూ... భాగము వీనిలో రెండుతరగతులు. మొదటి తరగతి 113. వీరి గౌరవార్థము ...గులు పేల్చబడును. తక్కినవారికి హక్కు లేదు.

వీరి అధికారములలో చాలా తారతమ్యములున్నవి. కొందరికి మరణ... విధించుట కధికారమున్నది. కొందరికి కొద్దిఅధికారములు మాత్రమే ఉన్నవి. కొం... అవతలేవు ఇందుచేతనే హిందూదేశమునంతయు దాదాపుఆక్రమించుకొని టంక...తో సహా కలిగియున్న హైదరాబాదు మొదలు, కేవలము 3000 కంటె తక్కువప్రజల...గి ఏఅధికారములు లేని సంస్థానములుగలవు.

ఈభేదములవల్లనే మరాజ్యాంగములో పూర్తిస్వాతంత్ర్యముగలవారిని వేరుతీసి...న్నవారిరాజ్యములనక్కడక్కడ ఒకటిగాచేర్చుటమంచిదనియు, హిందేశరాజ్య... నిర్మింపబడబోవు నపుడు అవసరమగుననియు గుర్తింపబడెను. ఈసంస్థాన... 638138 చదరపుమైళ్లుఆక్రమించుకొని యున్నవి జనసంఖ్య షుమారు 68,65... అనగా హిందూదేశ జనాభాలోఅయిదవ వంతు గోట్లు బ్రిటిషువారు రెండింతలు ... వసూలగు రెవిన్యూ షుమారు రు483,000,000

ఈసంస్థానాధీశులు ఆదాయములో ఎంతభాగము ఎట్లుఎట్లుఖర్చుఅగుచు... ఈక్రిందజూపబడినది. ఈపట్టికలోముఖ్యములగు కొన్నిసంస్థానములు మాత్రమే ...న్నవి. వీనిలోసయితముకొన్నిటిలో లెక్కలుఖచ్చితముగాకలేనందునఈఅంకెలుఉజ్జా...వుమొత్తమని మాత్రమే గ్రహింపవలయును.

వరుమానములో.

సంస్థానము పేరు.	మనిషి 1కి పన్ను.	స్వంతానికి గ నినగరికి గాసమునకి ఎంతఖర్చు అగుచున్నది	విద్యకు మనిషి 1కి ఎంతఖర్చు గుచున్నది.	ఆరోగ్యం వైద్యముపశాలలకు రాలకు మణీ ఎంతఖర్చు అగునది.	ప్రజా... లేమం... వు కొ...
హైదరాబాద్.	6 12 0	10	0 8 0	0 3 0	5
బరోడా.	10 2 0	10	1 11 6	0 5 0	7
మైసూరు.	5 6 0	7	1 5 6	0 4 0	7
తిరువాన్కూరు.	5 6 0	52	1 0 0	0 3 0	10
కాష్మీరు.	5 6 0	20	0 6 0	0 3 0	2
బికనీరు.	15 0 0	20	0 5 0	0 4 0	3
ఇందూరు.	12 4 0	17	0 7 0	0 2 0	3
ఆల్వార్	10 2 0	25	0 3 0	0 1 0	2
పాటియాలా	10 2 0	25	0 3 0	0 2 0	2
నవనగరు.	20 4 0	45	0 6 0	0 3 0	2
భోపాల్,	12 0 0	8	0 6 0	0 4 0	3
భావనగర్.	13 8 0	10	1 0 0	0 4 0	4
కపుర్తాలా	10 2 0	25	0 7 0	0 3 0	3
కచ్చి	20 4 0	25	0 2 0	0 1 0	1
జయపూర్.	6 12 0	10	0 3 0	0 3 0	3

వ.రా:— ఆరోగ్యము, విద్య, వీనిలో పన్ను ఒకటిగాగా లెఖవేయబ... కాబట్టి అందులో కొంతతగ్గవలెను.

ఈవిధముగు లెఖలు మనరాజధానిలోని జమీందారీలనుగూర్చి ఎవరయిన ...వహించి తయారుచేసినయెడల ఉపయోగముండగలదు. (జ.రై...

[illegible]రి చేలకు ఎరువులు.

దక్షిణ హిందూ దేశము[illegible] సాగుబడిచేయు విధములెక్కువ వయిర్లు వలె కాదు, కాబట్టి, అట్టి భూములకు ఎరువువేయు పద్ధతులలో కూడ భేదములున్నవి.

వరి నాటుటకు ముందుగా దుక్కి చేయుటవల్ల, నేలబురద గాను, మెత్తగాను చేయబడును. సర్కారు సేరీలలో పరీక్ష చేయగా పశువుల పెంట, చేపల యెరువు గానుగ పిండి, పచ్చి ఆకు యెరువు మొదలగు యెరువులలోవిశేషముగా అంగ సంబంధమయిన వస్తువులు వుండుట చేత యివి వరి పయిరుకను తగినవని కనిపెట్ట బడినవి. అంగ సంబంధమయిన (1)వస్తువులు విశేషముగాగల ఈ యెరువులు భూమిలో కుళ్ళి పెంట అయి, దుక్కి చేయుట వల్ల కలుగు [illegible]మును విడదీయును.

మరియు, యీ భూములలో పయిరు పెరుగు కాలమంతయంతటను నీరు నిలిచి యుండుట వల్ల భూమిలోనికి గాలి చొరనేరదు. ఈ కారణము చేత మాగాణిభూములలో ఎరువులు కుళ్ళుటకున్న మెట్టనేలలో ఎరువులు కుళ్ళుటకున్న, సంపూర్ణ భేదము కలదు. ఈ భేదము విశేషముగా ఎరువులలో నుండు ఉప్పు వాయువును (2) సంబంధించి యుండును. ఈ వుప్పు వాయువు మారి ముఖ్య[illegible]న ఆహారమవును. కావున తగిన యెరువులు వేయని యెడల ఈ విలువైన వస్తువుకు యెక్కువ నష్టము కలుగ గలదు. ఇట్లు నష్టము అగుననే విషయము సూరేకారం (పెట్లుప్పు) మొదలైన ఎరువులు వేసినపుడు స్పష్టమగుచున్నది. వీ[illegible]లోనుండు వుప్పు వాయువు మారి పయిర్లకు లాభముకలుగ చేయుటకే గాలిలో కలిసిపోవును. ఇంతే గాక భూమిలో నిలువకుండా నీటిలో కరిగి [illegible]

[illegible]

వరి ధాన్యపు జాతులో చేరినది గనుక బూడిద—క్షారముకన్న (3)భాస్వరము (4) విశేషముగా కోరును. దక్షిణ హిందూస్థానములోని భూములలో చాలా మట్టుకుపై[illegible] కావలసినంతబూడిదక్షారము వున్నది. భాస్వరము మాత్రము తక్కువగా నుండుటవల్ల పయిర్లకు కావలసినమట్టుకు దీనిని చేర్చవలెను. ముఖ్యముగా అవసరమయినచోట్ల తప్ప బూడిదక్షారపు ఎరువుల నుపయోగించుటవల్ల, పంటతగ్గిపోవు అపాయముకూడా కలదని పరీక్షల వల్ల కనిపెట్ట బడియున్నది:—

ఉప్పు వాయువున్ను, భాస్వరమున్ను, విస్తారముగా అంగసంబంధమయిన వస్తువులుగల ఎరువులున్ను, వరికి ముఖ్యమయినవని సంక్షేపముగా చెప్పవచ్చును. పరీక్షచేసి అవసరమని కనిపెట్టబడినప్పుడు మాత్రము బూడిదక్షారము గల ఎరువులను వేయవలెను—పెట్లుప్పు మోస్తరు ఎరువులను యెన్నడు వేయకూడదు:—

దక్షిణ హిందూ దేశములో దొరుకు ఎరువులను చూడగా చేపలయెరువు, పశువులగిత్తము (పెంట) గానుగపిండి, జాతులు, వయి అంశములన్నిటిని పూర్తిగా సమకూర్చును గనుక, నమ్మకముగా వుపయోగించవచ్చును. పచ్చిఆకులు సులభముగానున్ను, చవకగానున్ను, విస్తారముగా దొరకినచోట్లెల్ల వరికి యెక్కువగా వుపయోగించుట బహుమంచిది. వీలయినచోట్ల పచ్చిఆకు ఎరువుగాను చాలామంచిది. పయిర్లను పెంచి నేలలో దున్నివేయుట బహుశ్రేష్టము—జీలగ, జనుము, వెంపలి పెసర మొదలయిన పయిర్లు గాలిలోనుండు వుప్పువాయువును సంగ్రహించు శక్తియున్నది. గనుక, యీ పయిర్లను పచ్చిఆకులు ఎరువులుగా ఉపయోగించినఎడల, తరువాత వేయబోవు (pantalaku) సర్వ[illegible]కు లాభముకలుగచేయును. రహితుకు [illegible] జాతులలోని వుప్పువాయువు [illegible] అణాలు లేక 81 [illegible]

కాని, పచ్చిఆకు ఎరువు[illegible] సాగుబడిఖర్చుతప్ప వేరే [illegible] దీనిలో వచ్చు 1కి 1 అణా[illegible] కాదు.

సామాన్యముగా [illegible] పశువులగిత్తము, పచ్చిఆకు ఎ[illegible] భాస్వరము కలిగిన ఎరువుల[illegible] చవలసిన అవసరము బహుతక్కు[illegible] పచ్చి ఆకు ఎరువులతో నున్న[illegible] సమయములయందు గానుగపిం[illegible] భాస్వరముకల ఎరువులను [illegible] ఎక్కువ లాభము కలుగుచున్నది. [illegible]ద్రావకములో పూరవేసినట్టికాని, [illegible] వేయునట్టికాని యెముకలపొడి [illegible] సాయమునకు అనుకూలముకాదు, మాగాణి భూములలో త్వరగా [illegible]ష్ణకాలములో పంటలకు ఉపయోగపడును.

—o—

వెంకటగిరి జమీందారీ తా[illegible]

అక్రమము.

వెంకటగిరి సంస్థానము యిలా[illegible] పోలూరు తాలూకాలో చేరిన [illegible] పాళెము గ్రామ కాపురస్థుడు [illegible] రవణ అనువాడు సదరు తాలూకాల చేరిన అయ్యపాళెం అడవిలో అనుమ[illegible] అనుకొని 26—1—30 తేదిన 20 [illegible] పులకు పర్మిటు పొంది సదరు అడవిలో అనుసుమారు ఆకును కోయుచుండెను, అంత[illegible]ట సదరు తాలూకా తహసీలుదారు తన అనుచరులతో అమార్గమున పోవుచుండి ఆకు కోయు వారిని దుర్మార్గముగా [illegible] కోయుచూ యుండిన కత్తులనున్ను [illegible]సిన 45 మోపులను పట్టుపరచుకొని [illegible] నిషేధ గ్రామకరణముచే సాక్షీనము చేసి[illegible]

ఒప్పుకొన లేదు. పిదప
లకున్నా అనాది ఆచార
...కి తీరువ తీసుకొని కన్నుల
...సుమతి ఆకుల మోపులను
...ల చేయుమని అడుగగా అట్లు
...ప్పుకొనక మొదటిది శిస్తు తీరువ
సర్వంథ పరచెను. అమాయకు
...ను చేయునది ఏమియును లేక
...లగు యీపూరునందు రెడ్డి
...ప్పుకొనగా వారు తహశీలుదా
8 శేర్లు వసూలు చేయుటకు
...దనిన్నీ పద్ధతి ప్రకారము 2 శే
...మే తీసికొలవలసినదనిన్నీ చెప్పిరి
ముద్దు రెడ్డి గారి సిపార్సు చేత
శేర్లు మాత్రము తోసివేసి నా
శేర్లు తీరువ యిచ్చివిడుదల చేయిం
...పమయమునకు ముద్దు రెడ్డిగారు
...ని పెదల తహశీలుదారు గారు ...
వద్ద 8 శేర్లు తప్పక నిర్బంధముగా
...బు చేసియే యుందును. వీరు ప్రత్య
... అచారములను రేల గలిపి వీరి
...రము న్యాయమో అన్యాయ
...ట ఆచారమయినది.

ఒక విలేఖరి

—:o:—

...తుల ఉద్యమము.

——o——

దాని మహాదాదర్శము.

———

శ్రీ. మంచేశ్వరశర్మగారు,
కార్యదర్శి.
...ధ్ర జమీందారీ రైతుల సంఘము.

...యా,

... "జమీందారీ రయితు" పత్రికయొక్క
...సంచిక నా చేతులలోనికి నేడేవచ్చినది.
...గా చదివితిని.

...ను మానవసంఘము యుగసంధి
...న్నదనుట నిస్సంశయము. ఇట్టి తరు
...తిలకించగల్గిన వారదృష్టవంతులు.
...నీయుగసంధిని దివ్యమైన నూతనయు
...యముగా పరిణమింప చేయుటకై
...ల్పుచున్న ... తమవలు ధన్యము
లు. సమర్థతా సమర్థతలతో గాని, జయాప
జయములతో గాని సంబంధము లేదు. కర్మ
యందే మన కధికారము. ఫలము సంఘ
స్వరూపుడైన సచ్చిదానందునిది. "సో
హం" అను జ్ఞానము మనలో నేఘణమం
దుదయమైనదో, వాడెప్పుడైతే ఆత్మ "ఘటా
కాశము" "పటాకాశము" వలె నామరూపా
త్మకమైన ఉపాధిమాత్ర భేదము గలదనియు,
"సర్వవిశ్వరూపమైన సంవిత్తు" (జ్ఞానజ్యోతి)
ఒకటేననియు "స్వయంప్రభ" యనియు నమ్ము
నో, అప్పుడే నీవ్యక్తిగతమైన "అహం"
సర్వవిశ్వమును తనయందిమిడ్చికొనుటకు
యత్నించుచు విశాలత నొందుచున్నది.
ఆ విశాలత నొందుక్రమము సర్వతోముఖ
ముగానున్నప్పుడు అట్టి మనుజుడు సంపూర్ణ
సత్యమును చూడగల్గి, మానవసంఘము యొ
క్క ఆర్థిక రాజకీయ సాంఘికాది సర్వ
వికాసములను సమదృష్టితో చూడగల్గు
చున్నాడు. ఈ విశాలతను సర్వతోముఖ
ముగా గల్గియుండని వ్యక్తి యేక దేశసత్య
మును మాత్రము చూడగల్గి తత్సిద్ధికై
మాత్రము కడంగుచున్నాడు. కాని మొగ్గ
లోని రేకులన్నియు వికసించినగాని పుష్ప
మగుకాజాలదు. ఈ రహస్యమును తెలిసికొ
నినప్పుడు కొందరు ప్రసిద్ధసంఘ సంస్కర్త
లు రాజకీయ పరివర్తన మనిన యేల కంప
మొందెదరో, సంపూర్ణ స్వరాజ్యమున
కై తమ సర్వస్వము నర్పింపనున్నవారు
కూడ దేశపు ఆర్థిక సంస్కరణమనిన నేం
నంగీకరించరో బోధపడును. వీరి మనము
లందు సంపూర్ణ సత్యము, కొన్ని దశ
ములమాత్రము రేఖలెత్తిన మకుళముగా
నున్నవి. "సోహం" యొక్క సంపూర్ణ
వికాసముగల వ్యక్తిమానవజీవితము యొక్క
సర్వతోముఖ వికాసమునే కోరును.

నేడు మన రయితు యుద్యమము యొ
క్క ఆదర్శమేమి? పరమసత్య మైనట్టియు,
ప్రాచీన ఋషులచే మననధ్యానముగ
చేయబడినట్టియు, శంకరాదులచే విశదీ
కరింపబడినట్టియు, "అద్వైతసిద్ధి" యొక్క
జ్యోతిచే జాతియొక్క ఆర్థిక జీవిత...
పునీతము చేయుట. అనగా అ...
"అద్వైతసిద్ధి" ప్రతిష్ఠింపబడుటయే మన
గమ్యమని స్పష్టపరచుటకు సంశయింపను.
ఇది చిరకాలములో సిద్ధింపవచ్చును లేక
అచిరములో సిద్ధింపవచ్చును. క్రమక్రమ
సిద్ధింపవచ్చును. ఒక్క మారుగ సిద్ధింపవ
చ్చును. అది భగవదాయత్తము. మన్మ
దైతే జీవేశ్వరుల కభేదమని తెలుసుకొంటి
మో, జీవులకు భేదము భ్రమ ... యు
టిమో, జమీందారు, భూస్వామి, రయితు
పాలేరు, మాహాజను, కూలి, అను నామ
రూపములు, ధర్మ విభజనము కొరకేర్పడి
నవిగాని వాస్తవములు కావు. కాని తమః
ప్రధాన ప్రకృతినుండి వచ్చు ఈజగత్తునకు
నామరూపములు లేనిది స్థితి లేదు. వజ్రము
నకొయుటకు వజ్రమే సమర్థమౌటుల, ఈ
నామరూప పరంపరలలో ఒకే జ్యోతియే
నేకధారగా వెలుగుచున్నదనియు, ఈ నా
మరూపాత్మకమైన వ్యక్తి ధర్మ ప్రణాళి...
మూలముగా సమిష్టి ధర్మము సిద్ధించునని
యు, అప్పుడు ఈ నామరూపములు నా...
యణ స్వరూపమైన సంఘమునందొక్క...
సమునకు ఇప్పటి వలె ప్రతిఘటింపచక ...
మగును. ఈ తత్వము పై నేటి ప...
సంఘములు నిర్మింపబడి యుండకపోవుటవ
లన, నామరూపములు వ్యక్తులందును ప్రభు
త్వములందును నిరంకుశ ప్రాబల్యమును
అధిక్య భావములకును దురాశలకును కారణ
ములైనవి. సృష్టిలోని చరాచరాత్మకమైన
ప్రతివ్యక్తి విశ్వవికాసమునకై ఒక ధ...
మును గల్గియున్నది. నామరూపములు, ...
ధర్మవిభాగమున నేర్పడిన సాధనములు. ...
సాధ్యములుగాని వాస్తవములుగాని ...
ఈ తత్వము పైన సంఘము నేడు ...
ర్నిర్మాణము కావలెను. ఈ సూత్రములు
వేదకాలపు భారత సంఘమున ప్రవర్తిల్లు
నట్లు కనబడుచున్నవి. నేడు రష్యాలో
కూడ నిట్టి యత్నమే జరుగుచున్నది. కాని
ఆధ్యాత్మిక విజ్ఞాన విరహితమగుటవల్ల దా
నియందు పూర్ణ సత్యవికాసమున కవకా
శములేదు. ఇ... మన ఉద్యమముయొక్క
...

మహాత్ముని సందర్శించుటకు బెజ[వా]డ సుందరరామరెడ్డిగారు బుచ్చిరెడ్డి[పా]ళెం నుండి యీ నెల ౨౦ వ తేదీన [ప్ర]యాణము జేసినారు. ౨౧ వ తేది బ్రోచ్[లో] గాంధిగారిని కలుసుకొని, రెండుమూడు [ది]నములు వారితో గూడ ప్రయాణము [చే]యుచున్నట్లు తెలియుచున్నది.

నెల్లూరు మండల వార్తలు.

—o—

కె. యల్. కేసరిగారి ధర్మం.

నెల్లూరులో యుండే శ్రీకస్తూరీదేవి విద్యా[లయము]నకు కె. యల్. కేసరిగారు తన అల్లుని [కుమా]రుని వివాహసందర్భమున షుమారు రు 210 లు [వి]లువగల పుస్తకములను ఉచితముగా యిచ్చుటకు [వా]గ్దానము చేసిరి.

::

నెల్లూరుజిల్లా యితర జిల్లాలకు తీసిపోకూడదని సత్యాగ్రహ వాలంటీయర్లను తయారు చేయుచున్నారు.

:: :: ::

వాలంటీర్ల సమావేశము 22 తేది జరిగినది. విషయం రహస్యంగా వుంచినారు.

:: :: ::

బుచ్చిరెడ్డిపాళెం, కొల్లయపాళెం వగైరా గ్రామముల నుండి జాస్తిమంది వాలంటీర్లు వస్తారని వదంతిగానున్నది.

♦ ♦ ♦



బెజవాడ గోపాలరెడ్డిగారి అధ్యక్షత క్రింద యువజన మహాసభ పల్లిపాడు సత్యాగ్రహాశ్రమంలో ఏప్రిలు 2 తేది జరుగునని తెలియుచున్నది.

♦ ♦ ♦

ఈ జిల్లా సత్యాగ్రహ వాలంటీర్లు అందరు ఏప్రిలు 1 తేది సాయంత్రానికి పల్లిపాడు ఆశ్రమం చేరేటట్లు తెలియుచున్నది.

♦ ♦

నెల్లూరు ఖద్దరు షాపులో గత వారములో రు 2200 ల ఖద్దరు విక్రయమైనదట.

♦ ♦ ♦

నెల్లూరు లిబరల్ ప్యాంకివారి తరఫున నడుపబడుచున్న ఆంధ్రమాత పత్రిక ప్రస్తుతము ప్రచురణ ఆపివేయబడినది.

♦ ♦ ♦

నెల్లూరులో యుండే కృష్ణసినిమాను తెంగుటూరువారు కంట్రాక్టు తీసుకున్నారట ఇక మీద వారే నడిపెదరట.

♦ ♦ ♦

'సూర్యకారము' అనే సెల్లమ్మ వెంకటగిరి జమీందారి యిలాకా పొదలి గ్రామంలో నాటకంగా తయారై యితర ప్రదేశాలకు తిరుగు చున్నది.

♦ ♦ ♦

-వార్తలు.

—o—

నెల్లూరు, గుంటూరు జిల్లాల ఆసం[illegible]



జమీందారీ రైతు

1930 మార్చినెల తే 23 ది

ఆదివారము

ద్వంద జీవితములు

హక్కులిచ్చిన ప్రజాంచపుమునం దంతటను పేర్గాం చినప్రయిషు పరిజను మనదేశమున అట్టి స్వాతంత్ర్య సంపాదన కొఱకుద్యమించియున్న ముల కష్ట తగులుచున్నారు. తమరాజులర క్తముచేకలుషితమై యున్న దేశభక్తితత్పరు లగు ఐర్లిండుభులు రాజాజ్ఞవ స్వరూపు డగుచున్న తమ స్వాతంత్ర్యమును, కడకు తమకన్న బిడ్డలనుకూడను వానికొరకై అర్పించుటకు వె నుదీయని హిందూదేశస్థులకు రాజభక్తి పా ఠము నేర్పుచున్నారు. నిరంకుశులగు ఏకో పా దేశపు రాజులకు భయపడినవారికి ఆశ్రయ మిచ్చి స్వాతంత్ర్యోద్యమములకు దోహద మొసగుటలో ప్రసిద్ధిజెందిన యింగ్లాండు దేశ ము స్వదేశ సంస్థానముల యందలి నిరంకు శత్వమును విమర్శింప బూనుకొనలేదు.

ఈ సంస్థాన దీనుల చరిత్రము విచిత్రములు. పత్రికలయందును,ఇంగ్లాండు దేశమునందును ఎక్కువ విద్యావంతులనియు ఉదారస్వభావులనియు పొగడ్తలనందుచుం డు... ...కే ... భరింపరానంత దు ... ...ంచిమం

వారు ప్రముఖ్యముగా పొట్లయందలి వివి సంస్థలకు రాజపోషకులు. పండిన పాయిం ఇదియు గమనించక నిర్బంధముగా శిస్తు వసూలుచేయు జమీందారులు తమ రయి తులకు నీటిపారుదల వసతులకల్పింప ద పెట్టరు. చెరువుల, మరమ్మతుల జోలి పోరు. కాని గిండీ మైదానములో గుఱ్ఱ పందెములు జరుగుచోట భూమి హెచ్చు తగ్గుల చదునుపట్టముతో సవరించుట న కొత్తమును సహాయము చేయుటకుసం చిందరు.

బ్రిటిష్ సామ్రాజ్యము ప్రజాస్వా మ్యమునకై పాటుబడుట కర్థరింప బడినది నిమ్నజాత్యుద్ధరణమునకై కృషిచేయున నది. కాని దానిప్రతినిధులు బలవంతులగు భూస్వాములు: జమీందారులు: ప్రభుల కాప్రకి పక్షపాతము చూపుచున్నారు. జమీందారు ...

సైతాను — సారాయి

(టాల్ స్టాయ్.)

—:•:—

ఒకనాటి వుదయం ఒక కాపు పొలం దున్నుకో వానికి పోతూ చద్దికోసం ఒక రొట్టెముక్క కూడా తీసుకొని వెళ్లాడు. నాగలి సిద్ధం చేసుకుని రొట్టె ముక్కను తనకోటులో చుట్టి ఒక పొదలో దాచి దున్నడం ప్రారంభించాడు. కొంతసేపైన తరువాత పశువు అలిసిపోయి తనకూ ఆకలివేయగానే నాగలి [illegible] ప్రను మేతకు వదిలి తానూ కోటు తీసుకుని [illegible] దానికి వెళ్లాడు.

[illegible] గాని రొట్టె లేదు! తిరగవేసి [illegible] దులిపేడు కాని రొట్టె పోయి [illegible] అనికి ఏమి లోభించలేదు.

కాపు పొలం దున్నుతూ వున్నప్పుడు ఒక [illegible] ఆ రొట్టెను దొంగిలించాడు అతను పొద [illegible] దాక్కొని చూస్తున్నాడు కాపు కొట్టి పె సైతాను పేరు ఎత్తుతాడేమో అని.

చద్ది లేకపోయినందుకు కాపు చాలా విచా [illegible] ంచాడు కాని ఏం చేస్తాను లే ఈ ఆకలితో ప్రాణా మిపోవు. ఇంతకూ ఆ దొంగిలించినవాడు ఆక [illegible] వేసి కొన్న [illegible] కడుతున్నాడో పోనీ వాడికైనా [illegible] లు తీయనీ! అని

మంచినీరు దగ్గరకు వెళ్లి నీళ్లు కడుపునిండా తాగి [illegible] ంచెం అలసట తీర్చుకున్నాడు. తరువాత పశు [illegible] నాగలికి కట్టి దున్నడం ప్రారంభించాడు.

కాపు పాపం మాటలు అననందుకు మరు [illegible] జ్జ చాలా పరాధనపడి, జరిగిన సంగతి అంతా తన [illegible] జమాని సైతానుతో చెప్పడానికి వెళ్లాడు.

సైతాను దగ్గరకు వచ్చి, కాపు వాని రొట్టె తాను [illegible] దొంగిలించిన సంగతి, అప్పుడు కాపు తిట్టుకోకుండా "అది వానికైనా మేలుకేయనీ" అన్నాడని [illegible] ప్పాడు.

సైతాను చాలా కోపంతో అన్నాడు, [illegible] నిషి నీకన్నా మెలుకువతో ప్రవర్తించాడు అంటే [illegible] నీలోపమే.— నీవు నీకు ఏమి పన్ను తెలియ [illegible] ంలేదు! ఈ కాపులు వాళ్లతోపాటు వాళ్ల భార్య [illegible] ఈ విధంగా ప్రవర్తిస్తుంటే మనపని అయినట్టే [illegible] సంగతి ఈ విధంగా వదలటానికి వీలులేదు! తక్షణం [illegible] నుకు వెళ్లి పరిస్థితులు సరిచెయ్యి. మూడు సంవత్స [illegible] ములలో ఆ కాపువాడిని బోల్తా వేయించకపోతే [illegible] మ్మ పవిత్రజలంలో ముంచి పిస్తా! ముసు [illegible] లు వేయిస్తా!

మరుగుజ్జ భయపడ్డాడు సెమ్మదిగా భూమికి [illegible] క్రికాడు ఏలాగునరా తప్పు దిద్దుకోవడం అని [illegible] గాలా ఆలోచించి ఆలోచించి చివరకు ఒక పన్నాగం [illegible] న్నడు.

తాను ఒక కూలివాడుగా మారి ఆ బీదకాపు [illegible] గ్గిర నౌకరీకి కుదిరాడు మొదటి సంవత్సరం కొం [illegible] డగింజలు చల్లమని సలహాయిచ్చాడు ఆ బీదకాపు [illegible] కి. ఈ సంవత్సరమిత్ర రొంపిలో [illegible] డు

కాపు ఆ సంవత్సరం చెండలంలో ఇతర కాపుల పైరులన్నీ అర్చుకపచ్చినవి. కాని ఈ బీదకాపు పైరు బాగా పొట్టపోసుకుని ఏపుగా విరివిగా పండింది. ఆ సంవత్సరం గాసానికి సరిపోను, ఇంకా చాలా మిగిలింది.

తరువాత సంవత్సరం కొండమీద చల్లమని సలహాయిచ్చాడు మరుగుజ్జ ఆ యెండాకాలం వానలు కురిసి, అందరి పైరులూ తెలువడి కుళ్లిపోయినవి కాని కొండమీద కాపుపంట అద్భుతంగా వున్నది పూర్వంకన్నా యెక్కువ ధాన్యం మిగిలిపోయింది. అందుచేత దాన్నంతా ఏం చెయ్యాలో తెలిసింది కాదు అతనికి.

ఆ ధాన్యంలోనుంచి సారా తయ్యారు చెయ్యడం యేలాగో నేర్పాడు మరుగుజ్జ కాపునాకికి. కాపు మంచి ఘాటు సారా చేసి (తాగడం ప్రారంభించాడు తనస్నేహితులకు కూడా [illegible] వ్వడం మొదలు పెట్టాడు.

మరుగుజ్జ తన యజమాని సయితాను దగ్గర కు వెళ్లి తాను కిరిందటిసారి తప్పిపోయినందుకు, ఇప్పుడు సర్దుకున్నానని చెప్పాడు. సయితాను తాను స్వయంగా వచ్చి చూస్తానన్నాడు.

కాపువాడి యింటికి వొచ్చేడు. చూశాడు కాపు భాగ్యవంతులైన తన యింటిసాలుకు అందరినీ ఆహ్వానించి వాళ్లందరికీ ఈ సారతో విందు చేస్తుండగా అతని భార్య అతిథులకు ఇస్తూవుంది సారా. ఆ ఈయడంలో బల్లతగిలి ఒక గ్లాసు పారబోసింది.

కాపు కోపంతో భార్యని తిడుతూ తానే సారాయి య్యడం మొదలు పెట్టాడు. అప్పుడే ఒక బీదవాడు పొలంనుంచి తిరిగివస్తూ పిలువకపోయినా లోపలకువచ్చాడు అందరికి నమస్కరించి కూర్చు న్నాడు. వాళ్లు తాగుతూవున్నట్లు చూశాడు ఆరో జుపనితో చాలా అలసనపడి వుంటడంవల్ల తానూ ఒక చుక్క కావలనని ఆశించాడు. అలాకూర్చు న్నాడు కూర్చున్నాడు నోరు వూరుతూవుంది కాని ఆభాగ్యవతి ఏమి సత్కరించలేదు. సైగామాలుకున్నాడు, ప్రతివాడికీ సేమ సారా తెచ్చిపొయ్యలేను అని.

ఇది సయితానుకు చాలా సంతోషముగా వుంది. మరుగుజ్జ ఆనందంతో కొంచం ఆగు ఇంకా గమ్మత్తుజరుగుతుంది"! అన్నాడు.

ఆ ధనవంతులయిన యింటిని పోయిన కాపులం దరూ తాగుతున్నారు. కాపూ తాగుతున్నాడు వాళ్ళు ఒకళ్ళతో ఒకరు తప్పుడుమాటలు నోటురార డం మొదలు పెట్టారు.

సయితాను విని విని మరుగుజ్జను పొగడేడు. అయితే తాగుడు వీళ్లని ఇంతజిత్తుల మారిగా మార్చగలిగితే వీళ్లంతా త్వరలోనే మన చేతుల్లో పడిపోతారు అన్నాడు.

ఆగు రాబోయేది చూడు వాళ్లు ఇంకో గ్లాసు వేయనీ. ఇప్పుడు నక్కల్లా తోకలాడిస్తూ వొకళ్లని కొకళ్ళు దగా చేయడానికి చూస్తూన్నారు. ఇంకొం [illegible]

కాపులు ఒక్కొక్కళ్లు ఇంకో గ్లాసు వేశారు వాళ్ళమాటలు మరింత మోటుగా క్రూరగామారినవి. కోరుకారడంలోను తిట్లూ యూరులూ ఆరంభించారు. త్వరలో కొట్లాడుకోవడం మొదలు పెట్టేరు. వకరి నొకరు ముక్కుల మీద గుద్దుకున్నారు. కాపుకూడ కయ్యంలోకి దిగాడు బాగా దెబ్బలు తిన్నాడు.

సయితాను చూసిచూసి చాలా సంతోషించాడు.

ఇది చాలా అద్భుతంగా వుంది అన్నాడు.

మరుగుజ్జ అన్నాడు" ఇంకొంచెం ఆగు జరగ వలసిన గొప్పంతా యింకానుందుంది. వాళ్ళు మూడో గ్లాసు తాగి ఖాళీ చేసేదాకా వుండు ఇప్పుడు తోడేళ్లలా వదురుతున్నారు, కాని మూడో గ్లాసు కానీ పందుల్లాపడి దొర్లుతారు అని.

కాపులు మూడో గలాసు కాగానే పూర్తిగా జంతువుల్లా అయిపోయారు. గొణగడం రేకలు వేయడం ప్రారంభించారు ; ఎందుకో తెలుసుకోకుండాను, ఒకరిని ఒకరు వినకుండాను.

అప్పుడు అందరూ విడిపోయారు కొందరు ఒంటరిగాను, కొందరు యిద్దరేసి, కొందరు ముగ్గు రు చొప్పున అందరూ తూలుతూ వీధిలోపడ్డారు అతిథులను సాగనంపడానికి వెళ్లి, కాపు ఒక గోతిలో బోర్లా పడి [illegible] గొళ్ళంతా గలీజు అయిపోయి పందిలా గుర్రకొట్టు [illegible] తెలియకుండా వున్నాడు.

సైతానుకు ఇంకా [illegible] సంతోషించెను.

రాగుంది, నీవు [illegible] మైన తాగుడు కనిపెట్టావు రొట్టెలో చేసిన పొరపాటు బాగా సర్దుకున్నావు. ఈ సారా యేలా చెయ్యడం నాకు చెప్పు. దానిలో నక్కల రక్తం వేశావు. అందుచేతనే ముందు వాళ్ళు నక్కల్లా జిత్తులు ప్రారంభించారు; తరువాత బహుశా తోడేళ్ల రక్తము కలిపేవు, అందుచేతనే వాళ్ళు తోడేళ్లలా భయంకరంగా అయిపోయారు చివర పందుల రక్తం పోశావు. వాళ్లూ పందుల్లా పొర్లేరు, అన్నాడు సయితాను.

కాదు అన్నాడు మరుగుజ్జ తయారుచేసిన పద్ధతి అది కాదు ముందు కాపుడికి కావలసిన దానికన్నా ఎక్కువ ధాన్యం వొచ్చేటట్టు చేశాను. మనిషిలో అన్ని జంతువుల తాలూకు రక్తం వుంది. కాని కావలసిన అంతమాత్రమే ధాన్యం వున్నంతసేపూ అది హద్దులు దాటదు, ఆవిధంగా వున్నప్పుడు రొట్టె పోయినా విచారించలేదు. కాని ధాన్యం విస్తారం మిగలడం ఆరంభించేసరికి దానివల్ల యెక్కువ అనుభ వించాలని ఆశించాడు. నేను అనుభవించే దారి చూ పించాను—అది, తాగడం! అప్పుడు భగవంతుడు ఇచ్చిన మంచి వరాలు తాగుడు పదార్థాలుగా తన ఆనుభవంకోసం మార్చడం ప్రారంభించగానే తనలోవున్న నక్కల, తోడేళ్ల-పందుల రక్తం కొంగింది కొలావకలకుండా తాగుడు చేస్తుంటే ఇకయెప్పుడు జంతువులాగేవుంటాడు,

సయితాను మరుగుజ్జను చాలా పొగిడి ఇదివరకు చేసినతప్పు క్షమించి చాలా పెద్దఉద్యోగం యిచ్చాడు.

—:(c):—

గాంధి మహాత్ముని స్వరాజ్య సత్యాగ్రహము.

—:o:—

[illegible] మహాత్ముడు [illegible] పోవుచున్న [illegible]

తే.	వారము.	జిల్లా.	గ్రామాలు.
13	[illegible]	అహమదాబాదు	[illegible]
[illegible]	[illegible]	,,	[illegible]
,,	,,	,,	[illegible]
14	శుక్ర	,,	[illegible]
15	శని	,,	[illegible]
16	ఆది	,,	[illegible]
17	సోమ	,,	[illegible]
18	మంగళ	,,	[illegible]
19	బుధ	,,	[illegible]
20	గురు	,,	[illegible]
21	శుక్ర	,,	[illegible]
[illegible]	[illegible]	,,	[illegible]
[illegible]	[illegible]		[illegible]

[illegible] నుండి [illegible] 12 దినము [illegible] 21 గ్రామములు దాటి, [illegible] 80 మైళ్ళు నడిచిరి.

:: :: ::

19 తేదీన [illegible] రాత్రి 1 [illegible] [illegible]

:: :: ::

మహాత్ముని వెంటనున్న 79 మంది [illegible] 12 మందికి [illegible]

:: :: ::

[illegible] 150 మంది [illegible]

[illegible] మహాత్మునికి [illegible]

ప్రశ్న:—ఏది జాతీయపాఠశాలయా ?

ఉత్తరము:—కాదు ప్రభుత్వపాఠశాల.

ప్ర:—మునిసిపలు లేక లోకలుబోర్డు పాఠశాలయా?

ఉ:—కాదు, కాదు. నికరమైన ప్రభుత్వ పాఠశాలయే.

ప్ర:—ఇచట [illegible]

[illegible]

:: :: ::

గాంధిమహాత్ముడు [illegible]

:: :: ::

[illegible] 1000 మంది [illegible]

:: :: ::

గాంధిమహాత్ముడు 19 తేది [illegible] 105 [illegible]

[illegible]

:: :: ::

గాంధిగారు [illegible]

[illegible]

◆ ◆ ◆

[illegible] 19 [illegible]

◆ ◆ ◆

[illegible]

◆ ◆ ◆

[illegible] 75 మంది [illegible]